## సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



మహబూబ్‌నగర్ : కోస్గి మండలకేంద్రంలో మంగళవారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు మహబూబ్ నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. బుధవారం క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జై మధు సూదన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ ఖాద్రీ, ఎన్ పీ వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టంకర కృష్ణయ్య యాదవ్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, తదితరులు ఉన్నారు.


# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

# మహబూబ్‌నగర్

గురువారం | ఫిబ్రవరి 22, 2024 | www.navatelangana.com


## సీసీరోడ్డు పనులకు భూమిపూజ



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ పట్టణం శ్రీనివాస కాలనీ 6వార్డు లో పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ సీసీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అతివేగంగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారంతో నిత్యం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీ పటేల్ ప్రవీణ్ ,వైస్ చైర్మన్ శ్రీ షబ్బీర్ అహ్మద్ , మున్సిపల్ కమిషనర్ .మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ బస్వరాజ్, తిరుమల వెంకటేష్, కాలనీ పెద్దలు నాగేశ్వర్, అనంత్ రెడ్డి, కృష్ణయ్య, బాస్వరజ్, వెంకటేశ్వర్ రెడ్డి ఇతర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి జీపీఏలు సాధించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి జీపీఏలను సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన రాంచంద్రపూర్, ధర్మాపూర్, మణికొండ, కోడూరు, కోటకదిర, గాజులపేట, ఫతేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుక 2డి/3డి డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఆయా పాఠశాలల ప్రధానాచార్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాను పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తప్పకుండా కృషి చేయాలని, అందుకు తగ్గట్టుగానే విద్యార్థులను తర్ఫీదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ,ఎంఈఓ జయశ్రీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, వెంకటేశ్వరమ్మ, ఉషా, రవీందర్ గౌడ్, ఖాజా, రహెమాన్, వెంకటమ్మ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలండర్ ఆవిష్కరణ



మహబూబ్‌నగర్ : సీపీఎస్ ఉద్యోగుల సంఘం 2024 క్యాలండర్ ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎజెండాలోనే ఉందని అందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.సీపీఎస్ ఉద్యోగుల డిమాండ్‌ను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీపీఎస్ ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేయడం, కొత్త ఉద్యోగాలు కల్పించడం చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీ లోపు జీతాలు వచ్చే విధంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అందిస్తున్నారని చెప్పారు. తప్ప కుండా మీ డిమాండ్ పరిష్కారం అవుతుందని, మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని సీపీఎస్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని, చనిపోయిన లేదా రిటైర్డ్ అయిన సీపీఎస్ ఉద్యోగుల బాధ వర్ణనాతీతమని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి ఈడిగ నరేష్‌లు ఉన్నారని అన్నారు. ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ మాట్లాడుతూ చనిపోయిన సీపీఎస్ ఉద్యోగుల తల్లిదండ్రులకు కూడా ఓల్డ్ ఏజ్ పెన్షన్ రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు, వారు చనిపోయిన కొన్ని కుటుంబాల దుస్థితిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్, విజయ్ కుమార్, సురగోని నరేష్ గౌడ్, రాఘవేంద్ర, వెంకటయ్య గౌడ్, , రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, గోవర్ధన్, విష్ణు వర్ధన్ గౌడ్, జాకీర్ , రమ నాయుడు, ప్రేస్కిల్ల, లీన హెలేన్, బుచ్చమ్మ,మండల నాయకులు, సీపీఎస్ ఉద్యోగ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక



బాలానగర్ : బాలానగర్ మండల బీఆర్ఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్, యువనాయకులు కాకిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి బుధవారం ఓ బీసీ జిల్లా చైర్మన్ తిరుపతి మండల కాంగ్రెస్ యువ నాయకులు నందీశ్వర, బాలానగర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు రజపురం వెంకటేష్ ఆధ్వర్యంలో సొంత గూటికి చేరిన కాకిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అని రుధ్ రెడ్డి సమక్షంలో సొంత గూటికి చేరారు. బాలానగర్ మండల కేంద్రానికి చెందిన యువ నాయకులు కాకిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జడ్చర్ల అభీరుద్దీ కేవలం యువ నాయకులు జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్‌రెడ్డి వల్లే సాధ్యం అని అందుకే కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు కాకిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## బీఆర్ఎస్ అధికారంలో ఉంటేనే అభివృద్ధి

వంగూరు : బీఆర్ఎస్‌అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. వంగూరు మండలం డిండి, చింతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ టెంపుల్ నిర్మాణానికి రూ.5 లక్షలు , గ్రామంలో శివాలయం దగ్గర హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు రూ.2 లక్షలు నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు తన ఎంపీ నిధుల నుంచి రూ.7 లక్షలను మంజూరు చేయడం జరిగిందని బీఆర్ ఎస్ నాయకులు హైదరాబాదులో ఎంపీ రాములు క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ డిండి చింతపల్లి గ్రామ నాయకులకు అందజేయడం జరిగింది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిలు, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కాంపల్లి మల్లేష్, భవన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాంపల్లి సాయిలు,మాజీ వార్డ్ సభ్యులు జ్యోతి సిద్దయ్య,బాలయ్య,మగ్రిబాయి లక్ష్మణ్,సహీం,సుగూరి రామచందర్ తదితరులు ఉన్నారు.



# అడుగంటుతున్న 'భూగర్భ జలాలు'

- మెట్ట ప్రాంతాల్లోని బావుల్లో ఇంకిపోతున్న నీరు
- కరెంటు కష్టాలు తోడై ఎండుతున్న వరిపైర్లు
- చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో ఎండుముఖం పడుతున్న పంటలు
- ఆందోళనలో అన్నదాతలు, ప్రజలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జూన్, జులై రానేలేదు. ఏప్రిల్ నెలలోనే ఎండలు మండిపోతున్నాయి.భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. మెట్ట ప్రాంతాల్లోని బోరు బావుల్లో నీరు ఇంకిపోవడంతో పాటు కరెంటు కష్టాలు తోడయ్యాయి. దీంతోవరి మొక్కజొన్న, వేరుశనగ పంటపొలాలు ఎండు తున్నాయి. ప్రధానంగా కల్వకుర్తి, అచ్చంపేట లింగాల, వి, పెంట్లవెల్లి మండలాల పరిధిలో ఈ సమస్య కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. భూగర్భ జలాలు రోజు రోజుకు అడుగంటి పోతున్నాయి. బోరుబావులే ఆధారంగా సాగుచేసిన మెట్ట ప్రాంత పంటలు చేతికి వస్తుందో రాదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి మార్చితో పోల్చితే ఏప్రిల్ చివరినాటి వరకు మీటరు లోతుకు నీరు పడి పోయింది. మే చివరి నాటికి అవి మరో మీటరు లోతుకు పడిపోయే అవకాశం ఉందని పలువురు రైతు సంఘం నాయకులు అంచనాలు వేస్తున్నారు.

**మెట్టప్రాంతాల్లో పరిస్థితి అధ్వానం..**

కల్వకుర్తి మండలం పంజుగుల్ సిలార్‌పల్లి, ఎల్లికళ్ళు, తదితర గ్రామాల్లో రోజురోజుకు భూగర్భజలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. తాడూరు మండలం గుంతకోడూరు యాదరెడ్డి పల్లి, నెల్లికుదురు, యంగంపల్లి, ఏటిధర్పల్లి , అంతారం, వంటి గ్రామాలలో తాగు సాగునీటి పరిస్థితి తీవ్రంగా ఉంది. లింగాల మండలం అప్పాపూర్ దారారం, దత్తారం, అవసలికుంట తదితర గ్రామాలలో పంటలు ఎండిపోతున్నాయి.బావుల్లో నీరు అడుగంటి పోయాయి. కల్వకుర్తి మండల పరిధిలో పారుతున్న కేఎల్ఐ కాల్వలు ఎండపోయాయి. దీంతో ఎగువ ప్రాంతంలోని గ్రామాల్లో భూగర్భ నీటి మట్టం గణనీయంగా పడిపోయింది. బల్మూరు మండలం కొండనాగుల రామాశిపెల్లి వీరమరాశి పల్లి సాయిన్‌పల్లి గ్రామాల్లో సాగునీరు సంగతేమో తెలియదు కనీసం తాగునీరు అయినా... అందడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్, గండీడు, మండలాల పరిధిలో నీటిమట్టాలు తగ్గిపోతున్నాయి. ఈ జిల్లాలో 2022 నవంబరులో సగటున 4.50 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉండేవి. డిసెంబరు నాటికి అవి 5.16 మీటర్లకు పడిపోయేవి. గత ఏడాది నవంబరులో ఐదు మీటర్లకు పడిపోగా ఈ సంవత్సరం జనవరి నాటికి 6.21 మీటర్లకు చేరుకున్నాయి. ఫిబ్రవరి 7.13 మీటర్లకు భూగర్భజలాలు పడిపోయాయి. మార్చి వరకు 8.5 మీటర్లకుపైగా లోతుకు వెళితేగాని భూగర్భజలాలు లభ్యమయ్యే అవకాశం కపించడంలేదు. ప్రతి నెల సగటున మీటరు నుంచి రెండు మీటర్ల లోతు వరకు నీరు పడిపోతూ వస్తున్నది. 2021 ఫిబ్రవరిలో 5.96 మీటర్ల లోతున నీరు లభ్యంకాగా,ఈ సంవత్సరం భూగర్భ జలాలు7.13 మీటర్లకుపడిపోయాయి.గట్టు మండలంలో భూగర్భజలాలు 23.53 మీటర్లకు, ఐజ మండలంలో 12.80, మల్దకల్ మండలంలో 10.44, బిజినపల్లి 10.25, కోస్గి 9.85, ఉట్కూరు మండలంలో 8.31, మక్తల్ మండలంలో 7.40, నర్వలో 7.17 మీటర్లకు పడిపోయాయి. మిగతా మండలాల్లో 3.50 మీటర్ల నుంచి ఆరు మీటర్ల లోతున భూగర్భ జలాలు లభిస్తున్నాయి. ఏప్రిల్, మే మాసాల్లో భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయి తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి.

**కృష్ణానది సమీపంలో సాగునీటి సమస్య ..**

కృష్ణానది సమీపాన నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. నదికి మూడు కిలోమీటర్ల దూరాన ఉన్న కొప్పునూరులో పది మీటర్ల లోతుకు భగర్భజలాలు పడిపోయాయి. చిన్నంబావి మండలం కొప్పునూరుకు చెందిన ఉల్పాల మహేశ్వ వ్యవసాయ పొలంలో 800 పీట్లలోతు బోరు బావి తవ్వించారు. ఇంచున్నర మాత్రమే నీళ్లు వచ్చాయి. ఉల్పాల్ రమేష్ 300 పీట్లు , గుడెం బలీశ్వరయ్య 300,శేరిపల్లి బాలయ్య 400 చిన్నంబావి బొక్కలరావు 500 పీట్లు ఉసేన్ నాయుడు 400, చిన్నారెడ్డి 500 పీట్లు వేసినా చుక్క నీరు రాలేదు. ఇప్పటికే 10 మీటర్ల లోతు పడిపోయిన భూగర్భ జలాలు ఎండలు ముదిరితే తాగునీటి సైతం సమస్య ఏర్పడే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రిజర్వాయర్ల నీరు సైతం యాసంగి పంటలకు వదిలారు. ఎండలు ముదిరితే మూగ జీవాలకు సైతం తాగునీటి సమస్య ఏర్పడే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రిజర్వాయర్లు ఉన్నా... పంట చేలకోసం విచ్చలవిడిగా సాగునీరు వాడటం వల్ల నీరు నిల్వ లేకుండా పోయింది.





**ఆందోళనలో చివరి ఆయకట్టు రైతులు..**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న రిజర్వాయర్ల చివరి ఆయకట్టు భూములు సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయి. ముఖ్యంగా జూరాల పరిధిలో వనపర్తి జిల్లాలకు సాగునీరు అందేది. పంట పొలాలు సాగుఅవుతున్నది. వారబంది ఉండడంవల్ల ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నారు. చివరి ఆయకట్టు రైతులు కాలువల నీరు పూర్తిగా లిచిపోవడంతో రైతులు ఇబ్బందుల పాలవుతున్నారు. కల్వకుర్తి కోయిల్ సాగర్ నెట్టెంపాడు బీమా వంటి రిజర్వాయర్ పరిధిలోను ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవైపు రిజర్వాయర్లలో నీరు లేకపోవడం మరోవైపు కాలువలు ఆగిపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతుంటే భూగర్భ జలాలు పడిపోవడం ఉమ్మడి జిల్లా రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది.

**800 పీట్లు బోరు తవ్వితే..**

**ఇంచు నీళ్లు వచ్చాయి.**

నాకున్న వ్యవసాయ పొలంలో 800 పీట్ల వరకు బోరు బావి తవ్వాను. 7 వందల వరకు చుక్క నీరు రాలేదు. 800లదగ్గర ఇంచు నీళ్లు వచ్చాయి. చెక్‌డ్యాంలు, రిజర్వాయర్లు లేకనే ఈ దుస్థితి నెలకొంది. కృష్ణానది పక్కన ఉన్నా తమ పంట పొలాలు ఎండిపోతున్నాయి.

**- ఉల్పాల మహేష్, చిన్నంబావి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.**

**చెక్‌డ్యాంలు నిర్మించి అవగహన కల్పించాలి..**

పడిపోతున్న భూగర్భ జలాలపై రైతులు, ప్రజలకు అవగహన కల్పించాలి. వర్షాల వల్ల వచ్చే వరదలను నిలిపడం ద్వారా భూగర్భజలాలు పెంచే అవకాశం ఉంది. ముఖ్యంగా కేఎల్ఐ జూరాల, నెట్టెంపాడు బీమా పథకాల ద్వారా వచ్చే నీటిని నిల్వ చేయడానికి చెక్‌డ్యాంలు, రిజర్వాయర్లు నిర్మించాలి. గతంలో గతేడాది కల్వకుర్తి ఎత్తిపోతల కింద వచ్చే నీటికి చెక్‌డ్యాంలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆదిశగా మన పాలకులు పనిచేయడం లేదు. ఇప్పటికైనా రిజర్వాయర్ల పరిధిలో చెక్‌డ్యాంలు ఏర్పాటు చేసి రైతులకు అవగహన కల్పించాలి.

**- బాల్‌రెడ్డి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి, వనపర్తి జిల్లా**

# ఎంపీ సీటును బీసీలకు కేటాయించాలి

- బీసీ నాయకులు



జడ్చర్ల : మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీసీలకు కేటాయించాలని బీసీ నాయకులు కోరారు. బుధవారం మహబూబ్‌నగర్ పార్లమెంటు సీటును బీసీలకు కేటాయించాలన్న అంశంపై బీసీసేన ఆధ్వర్యంలో జడ్చర్లపట్టణంలోని చంద్ర ఫంక్షనల్ లో బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, రైతు రాజ్యం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎంబీ బాలకృష్ణ ,మాడ మాజీ డైరెక్టర్ బాద్మీ రవి శంకర్, ఫకీర్ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జహంగీర్ పాషా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మచ్చుల శ్రీనివాస్ యాదవ్, పెద్ది వెంకటేష్, ప్రకాష్ చారీలు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల జండాలు మోసే కూలీలుగానే వాడుకుంటూ రాజకీయంగా ఎదుగుకుండా అణచివేస్తూ వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ వరకు, రాజ్యాధికారంలో బీసీలకు రావాల్సిన వాటా ఇవ్వకుండా అగ్రకులాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ జపం చేశాయి కానీ జనాభా దామాషా నిష్పత్తిన బీసీలకు అసెంబ్లీ సీట్లుకేటాయించకుండా రాజకీయంగా అణచివేశాయని అన్నారు. ఉద్యమ సమయంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడటానికి తన సొంత ఆస్తులను అమ్మి ఖర్చుపెట్టిన బెక్కం జనార్ధన్, చాలా ఏళ్ల నుంచి మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుతున్న సంజీవ్ ముదిరాజ్‌లకు అసెంబ్లీ సీటు కేటాయించకుండా అవమానించారని, పదిహేను సంవత్సరాలుగా మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజవర్గంలో తన సొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలను మరోవైపు సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న బండారి శాంతికుమార్‌కు 2014-2019లో జరిగిన మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ ఎన్నికలకు ముందు వలస వచ్చిన అగ్రకుల నాయకులకు పార్లమెంటు సీటు కేటాయించి తీరని అన్యాయం చేశారని, బీసీలుగా పుట్టడమే వాళ్ల చేసుకున్న పాపమా అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ,బీఆర్ఎస్, బీజేపీల బాధ్యతలను భుజాలపై మోసిన, బండారి శాంతి కుమార్ ,బె క్కం జనార్ధన్, సంజీవ్ ముదిరాజ్ లకు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఆయా పార్టీలు పార్లమెంటు సీటును కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేసి బీసీఏ తరులకు సీటు కేటాయించే పార్టీలకు డిపాజిట్ కూడా దక్కకుండా తగిన బుద్ధి చెప్పాలని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎతినే చెన్నయ్య, ఫకీర్ హకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫకీర్ , జహంగీర్ పాష,నాయిబ్రాహ్మణ సంఘం జడ్చర్ల పట్టణ అధ్యక్షులు నిరంజన్, గంగాపూర్ ఆంజనేయులు, బుద్ధ సముద్రం శంకర్, వీరేష్, బొల్లె మోని నిరంజన్, గొడుగు నర్సిములు, సురభి విజయ్ కుమార్, గోపాల్, మాచారం శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ లింగం పేట్ శేఖర్, రామస్వామి పాల్గొన్నారు.

## మార్చి 5న బ్యాట్మెంటన్ షటిల్ ప్రారంభం

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని క్రీడామైదానంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో మార్చి5వ తేదీ నుంచి బ్యాట్మెంటన్ షటిల్ క్రీడలు ప్రారంభిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ క్రీడలు జరుగుతాయని పేర్కొన్నారు. నెల వారీగా ఫీజు చెల్లించిన వారికి మాత్రమే శిక్షణ పొందడానికి అవకాశం ఉందన్నారు. 15. సంవత్సరాల పైబడిన వారికి రూ.1500, తక్కువ వయస్సు వారికి రూ.1200లు ఫీజు నిర్ణయించినట్లు తెలిపారు. ఒక నెల ఫీజు ముందుగా చెల్లించాలని పేర్కొన్నారు. మిగతా వివరాలకు సునీల్ కుమార్, మల్లేశులను సంప్రదించాలని కోరారు.

## దొంగతనం కేసులో నిందితురాలికి..

## రెండేళ్ల జైలు, రెండువేల జరిమానా

కందనూలు : నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయినటువంటి 2016 కి సంబంధించిన ఒక దొంగతనం కేసులో అనుమాని తురాలిగా ఉన్నటువంటి మంగళి లక్ష్మమ్మ భర్త పేరు సత్యం వయస్సు 45 సంవత్సరాలు, కులం మంగలి , గ్రామం ఎండబెట్ల , మండలం నాగర్ కర్నూల్ ఈమెకి క్రైమ్ నెంబర్ 327/2016 %ఖ/o 454 ,380,411 పీపీసీ కేసు యొక్క ఇన్వెస్టిగేషన్ లో దొంగతనం చేసినట్టుగా రుజువైంది . ఈ నిందితురాలు అయిన మంగలి లక్ష్మమ్మకు నాగర్ కర్నూల్ ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టులో పుట్ట మౌనిక మెజిస్ట్రేట్ రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు , రూ.2000 జరిమానా విధించడం జరిగిందని నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

# కార్మికుల కష్టం దోచుకుంటున్న కాంట్రాక్టర్

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్




నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కార్మికుల కష్టార్జితం దళారి కాంట్రాక్టర్ జేబుల్లోకి అక్రమంగా వెళుతున్నదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఆస్పత్రి పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు సాయి సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ అక్రమాల తీరును నిరసిస్తూ కార్మికుల సంఖ్యను పెంచాలని ఉదయం 7గంటల నుంచి బెటాయించి ఆందోళనకు దిగారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్ సూచన మేరకు... ఆసుపత్రి ఆర్ఎంవోలు కార్మికుల ఆందోళన దగ్గరకు చేరుకొని తక్షణమే పెండింగ్ వేతనం, కార్మికుల సంఖ్య పెంపు ఇతరత్రా ప్రధాన సమస్యల పరిష్కారానికి రెండు మూడు రోజుల్లో కృషి చేస్తామని, ఏజెన్సీ కాంట్రాక్టర్‌కి ఇప్పటికే రెండు నోటీసులు జారీ చేశామని, మరోసారి నోటీస్ ఇచ్చి చర్యలు తీసుకుంటామని కార్మికులకు న్యాయం చేస్తామని సర్ది చెప్పి ఆందోళన విరమింపచేశారు. ఈ ఆందోళనలో పీ.సురేష్ మాట్లాడుతూ -సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికులు కష్టం దోచి దొడ్డిదారిన అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకొని సరైన సమయంలో వేతనాలు చెల్లించకుండా, అనేక ఇబ్బందులతో ఓటీలు చేసిన కార్మికులకు ఓటి వేతనం ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో ఉంచుతూ అప్పుడు ఇప్పుడు అంటూ కుంటి సాకులు చెబుతూ కాంట్రాక్టరే దిగమింగుతున్నారని అన్నారు. వేతనాల చెల్లింపులలో పారదర్శక కొరబడిందని ఇట్టి అంశంపై ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదని అన్నారు. ప్రతి నెల కార్మికుల వేతనంలో భారీ కోతలు తప్పడం లేదని అన్నారు. ఆస్పత్రి టెండర్ గైడెన్స్ ప్రకారం 4056 పడకల సామర్థ్యాన్ని అనుగునంగా 204 మంది కార్మికులు ఉండాలని కానీ కేవలం రికార్డులు మాత్రమే సంఖ్య చూపిస్తున్నారని వాస్తవంగా భారీ మొత్తంలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్నదని అన్నారు. దీనితో ఒక్కో కార్మికుడితో రెండు మూడు విభాగల వార్డులలో పని చేయిస్తున్నారని దీని ఫలితంగా కార్మికులు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ పోస్టులకు ప్రమోషన్స్ కల్పించాలని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కార్మికులకు యూనిఫామ్స్ రక్షణ వస్తువులు అందజేయాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం పూర్తిస్థాయిలో వేతనం చెల్లిస్తూ పీఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా అందించాలని కోరారు. కార్మికులను అక్రమంగా తొలగింపులు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆసుపత్రి కార్మికులు జి. మొగులన్న,వై. రంగన్న,బాలకోటి, దేవానంద్, యాదయ్య, యాదగిరి,నైసస్,యుగంధర్‌రెడ్డి,రామకృష్ణ,భీమయ్య, రాఘవేందర్,రాములు నాయక్, మన్యం ,నరసింహులు, శ్రీనివాస్, భాస్కర్, బాలరాజ్, పద్మమ్మ ,నాగమ్మ, దేవి, వరలక్ష్మి, నాగలక్ష్మి, సత్యమ్మ, సువర్ణ, సత్యమ్మ ఇందిరా తిరుపతమ్మ శిరీష,సుధా, జ్యోతి,కవిత,లక్ష్మి ,వెంకటమ్మ ,సంధ్య,యాదమ్మ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF II ADDL JUNIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR**

**O.S. NO. 105 OF 2022**

Between:

Smt. N. Krishnaveni & another ....Plaintiffs

AND

Enike Ramulu and others ....Defendants

To,

2. Enike Chandraiah S/o Enike Anjaneyulu aged: 44 years, Occ: Agriculture, R/o. H.No.5-6-23, Old Palamoor, Mahabubnagar town
3. Enike Ramulu, S/o Enike Anjaneyulu, aged: 39 years, Occ: Agriculture, R/o H.No.5-6-63/3,Old Palamoor, Mahabubnagar town
4. Enike Suresh S/o Enike Chandraiah, Aged : 26 years, Occ: Agriculture, R/o H.No.5-6-23, Old Palamoor, Mahabubnagar town

Take notice that the above named plaintiffs filed suit seeking perpetual injunction against you in respect of plot No: 18 and 40, situated in Sy.No: 505/AA of Mahabubnagar town.

The case is posted to 19-04-2024 for your appearance You are here by directed to appear in person or through advocate on 19-04-2024 at 10.30 AM before the above Hon'ble court otherwise the matter will be deicded in your absence as per law.

**// BY THE ORDER OF THE COURT //**

Sd/-

**C. Rajender Kumar**

Advocate

Office Door No.2-8-36,Market road, Mahabubnagar-509001,T.S.

## రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

నవతెలంగాణ-వీపనగండ్ల.



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి బి.గౌతమ్ చారి జిల్లా స్థాయిలో మూడవ స్థానం సాధించి రాష్ట్రస్థాయిలో ఈనెల 24న నిర్వహించే సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-వీపనగండ్ల




మండల పరిధిలోని తూము కుంట వాగు నుండి తూముకుంట గ్రామానికి చెందిన జింకల సుధాకర్, నల్ల పోతుల రామకృష్ణ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుంటే తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పోలీసులు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నందకర్ పేర్కొన్నారు.



## అభయ హస్తం డబ్బులు తిరిగి వాపస్ ఇవ్వాలి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ.జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆర్పీ మెట్మా రిసోర్సెస్ వర్కర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఐకేపీ సంఘాల ద్వారా గత కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయంలో 60 సంవత్సరాలు పైబడిన మహిళల దగ్గర అభయహస్తం పెన్షన్ రూ.360 చొప్పున ప్రభుత్వం జమ చేసుకున్నారన్నారు. అట్టి డబ్బులు తిరిగి వాపస్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాల పాటు కాలయాపన చేస్తూ అసెంబ్లీలో కేసీఆర్ అభయ హస్తం డబ్బులను మహిళలకు ఇస్తామని హామీ ఇచ్చారని, ఒక్క రూపాయి కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయ హస్తం డబ్బులను మహిళలకు వాపస్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గత సంవత్సరం ఆర్పీలకు రూ.6వేలు వేతనం ఇస్తామని జీవోలు విడుదల చేసిన కేసీఆర్ వేతనాలు మంజూరు చేయలేదని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్పీల ద్వారా ప్రభుత్వ పనులు చేయించుకుంటు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారన్నారు. కనీస వేతనం నెలకి రూ.26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఇన్సూరెన్స్ రూ.5లక్షలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆర్పీలు లావణ్య, సౌజన్య పద్మ, అంజుమ్ బేగం, యాస్మిన్ బేగం, సుజాత, స్వప్న పాల్గొన్నారు.

## నేడు శివాలయం ప్రారంభం



నవ తెలంగాణ-ఆత్మకూరు

మండల పరిధిలోని తుంపల్లి గ్రామంలో గురువారం నూతన శివాలయం ప్రారంభం, గ్రామ బొడ్రాళ్ల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం గత రెండు రోజుల నుండి వేద పండితుల ద్వారా మంత్రోచ్చారణలతో వివిధ పూజ క్రమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేడు మధ్యాహ్నం 2గంటలకు గ్రామ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు ఒక ప్రకటనలు పేర్కొన్నారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని వారు పేర్కొన్నారు.

## అర్చకులకు వేతనాలు చెల్లింపు పట్ల హర్షం

నవతెలంగాణ-పెబ్బేరు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దూపదీప నైవేద్య అర్చకుల రాష్ట్ర కార్యవర్గానికి వనపర్తి సంఘం జిల్లా అధ్యక్షుడు పివి లక్ష్మీకాంతాచార్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేతనాలు అందడంలేదని మంగళవారం ఛలో సెక్రటేరియ కార్యక్రమాన్ని నిర్వహింతలపెట్ట సోమవారం దేవాదాయ శాఖ అధికారులు డీడీఎంఎస్ అర్చక రాష్ట్ర కార్యవర్గంతో జరిపిన చర్చల్లో అర్చకులకు వేతనాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం అర్చకులకు తమ ఖాతాల్లో వేతనాలు పడినట్లు సమాచారం అందడంతో వర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ, దేవాదాయ శాఖ కమిషనర్‌కు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు అర్చక సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శివపర్వాతుల ఉత్సవ విగ్రహాల వితరణ



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆ గ్రామానికి చెందిన గౌని నాగిరెడ్డి దంపతులు బుదవారం ఆలయ ఛైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డికి అందజేశారు. ఈ విగ్రహాలకు ఆలయ అర్చకులు గ్రామ పెద్దల సమక్షంలో పూజలు చేపట్టి ఆలయానికి అంకితం చేసినట్లు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాగితల రాంరెడ్డి, కోట్ల రామ్ రెడ్డి, భీసన్న, మంగలి కృష్ణయ్య, బాలకృష్ణ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీగా ఎస్.వీరారెడ్డి


**వనపర్తి రూరల్ :** వనపర్తి జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా ఎస్.వీరారెడ్డి బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈయన హైదరాబాద్ ఇంటలిజెన్స్ ఐఎస్‌డబ్ల్యూ నుండి వనపర్తికి అడిషనల్ ఎస్పీగా వచ్చి పూర్తి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తానని ఆయన అన్నారు.



# ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభం
- 4400 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

నవతెలంగాణ-కోస్గి



ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కోస్గి మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సుమారు రూ.4,400 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వివిధ మహిళా సంఘాల తరపున, శ్రీదేవి, పోలేపల్లి గ్రామం నుండి పద్మమ్మ కోసిగి మండలం ఈజీపూర్ నుండి వికలాంగురాలైన మొగులమ్మ, వికారాబాద్ జిల్లా హుస్నాబాద్ గ్రామానికి చెందిన వసంత, దౌల్తాబాద్ చెందిన యశోదమ్మ, శ్రీదేవిలు వారు మహిళ సంఘాలలో చేరి సాధించిన విజయాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. హజమ్మ జోగిని వ్యవస్థపై మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధిలో భాగస్వామ్లను చేస్తామని తెలిపారు. కుటుంబం ఆర్థికంగా బాగుపడాలంటే ఆడపిల్లల చేతిలో నగదు ఉండాలన్నదే తమ ఉద్దేశం అని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంఘాలను బలోపేతం చేస్తామన్నారు. ఇదివరకే మహిళా సంఘాలకు రాష్ట్రంలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ కళాశాలలు, హాస్టల్ల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని అప్పగిస్తామని తెలపడం జరిగిందని, దీంతో పాటు నూతన మిషన్లు ఇస్తామని, ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. దీంతో గ్రామీణ మహిళలు బలపడతారని తెలిపారు. గతంలో కోస్గి ప్రాంతంలో మహిళా సంఘాలు కందులను కొనుగోలు చేసి ఒక్కొక్కసారి నష్టాలను చవి చూశారని, ఇప్పుడు అలా కాకుండా ఐకేపీ ద్వారా రుణాలను ఇవ్వడమే కాకుండా, ఐకేపీ సంఘాలను బలోపేతం చేస్తామని, పంటలన్నింటిని ఐకేపీ ద్వారా కొనుగోలు చేస్తామని, బట్టలు కుట్టే పనితో పాటు, ఇతర పనులు కల్పిస్తామన్నారు. కొడంగల్ ప్రాంతానికి రూ.3వేల కోట్లతో కృష్ణాజల్లాలను తీసుకురానున్నామని, రూ.500కోట్లతో రహదారులను తేవడమే కాకుండా, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు వంటి అన్నింటిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చామన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి కొడంగల్‌కు వచ్చి విద్యను అభ్యసించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. రూ.12కోట్లతో జూనియర్ కాలేజ్ తీసుకువచ్చామని, బీసీ వెల్ఫేర్ పాఠశాలను, కోస్గిలో డిగ్రీ కళాశాల వెటర్నరీ కళాశాలను తీసుకురావడం జరిగిందని, పిల్లలను బాగా చదివించినప్పుడే మనం బాగుపడతామని, అందువల్ల బాగా చదివించాలని పిలుపునిచ్చారు. గతంలో ఈ ప్రాంతంలో చదువుకునేందుకు అవకాశాలు లేవని ఇప్పుడు అన్ని అవకాశాలను కల్పిస్తామన్నారు. కోస్గి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా కోస్గి ఆర్బన్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి రూ.4400 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పోలేపల్లి, హుస్నాబాద్ గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ముఖ్యమంత్రి రూ.177కోట్ల, 53లక్షల, 97వేల చెక్కును 3083 మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. కోస్గి పట్టణానికి నారాయణ రెడ్డి అనే వ్యక్తి అందించిన అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లురవి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతి కుమారి, శాసనసభ్యులు ఏన్నం శ్రీనివాసరెడ్డి, వంశీకృష్ణ, చిట్టెం పర్ణికా రెడ్డి,వకిటి శ్రీహరి, కసిరెడ్డి నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా, కమిషనర్ అనిత రామచంద్రన్, ఆథేర్ సిన్హా, ఉమర్ జలీల్, నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష, వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-వనపర్తి

ఎన్నికల విధులలో పాల్గొనే అన్ని విభాగాలకు సంబంధించిన సిబ్బందికి శిక్షణా తరగతులు పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో తహసీల్దార్ల, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో విధులలో పాల్గొనే అన్ని విభాగాలకు సంబంధించిన సిబ్బందికి శిక్షణా తరగతులు పూర్తి చేయాలని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిది ఓటర్ జాబితాలో పేరు నమోదు కావాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి పుట్టిన తేదీ కరెక్షన్స్, డూప్లికేట్ ఎపిక్ నంబర్స్ వంటి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధరణి పెండింగ్ అప్లికేషన్లు, ఇతర సమస్యల గురించి అధికారులతో చర్చించారు. సమావేశంలో ఆర్డీఓ పద్మావతీ, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




## బరువు లేని పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

జిల్లాలోని అన్ని అంగన్వాడీల పరిధిలో ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల్ని తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి ఆరోగ్య పర్యవేక్షణ చేయించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో డీడబ్ల్యూవో, సీడీపీఓలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అంగన్వాడీల పరిధిలో ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల్ని తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి ఆరోగ్య పర్యవేక్షణ చేయించాలన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకొని ఈ పని పూర్తి చేయాలనీ సూచించారు. ప్రతి అంగన్వాడీ పరిధిలో గర్భినులు, బాలింతలతో ఒక గ్రూప్/కమిటీ క్రియేట్ చేసి ప్రతినెల వారికి పోషకహారం గురించి సమావేశాలు నిర్వహించాలన్నారు. గర్భిణీలు ఏమి తినాలి, ఎలాంటి వ్యాయామం చేయాలనే అంశంపై బుక్లెట్ తయారు చేసి పంపిణి చేయాలన్నారు. అంగన్వాడీలు ప్రతి 10రోజులకు ఒకసారి గర్భిణీలకు ఫోన్ చేసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అంగన్వాడీలలో మౌలిక సౌకర్యలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. పిల్లలకు నాణ్యమైన గుడ్లు, పోషకహారం అందించాలని, ఇందులో రాజీ పడవద్దని చెప్పారు. బియ్యం పంపిణికి సంబంధించి ఆలస్యం అవుతోందని సూపర్వైజర్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల అధికారులకు సూచించారు. సమావేశంలో డీఎంహెచ్వో జయ చంద్రమోహన్, డీడబ్ల్యూవో లక్ష్మిభాయి, డీఎస్వో శ్రీనాథ్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.




## పశు ఆరోగ్య సేవల కోసం 1962

- రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ భాగేష్ మిశ్రా

నవతెలంగాణ -పెద్దమందడి

పశు ఆరోగ్య సేవల కోసం 1962 ఉపయోగించుకోవాలని రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ భాగేష్ మిశ్రా అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 1962 పశు సంచారా వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలో వాడే మందులు, రికార్డులు, తదితర సామాగ్రి పనితీరును వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జంతువుల ఆరోగ్య సేవలో కోసం 1962 సంచార వాహనాలను ఏర్పాటు చేసిందని వారు తెలిపారు.

ఈ సేవల వినియోగం కోసం 1962 డయల్ చేయాలని వారు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సంచార పశు వాహనాలు సేవలు ఎంత గొప్పగా ఉన్నాయని వారు కొనియాడారు. సిబ్బందికి వారు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్, అంబులెన్స్ సిబ్బంది రాము, చిన్నయ్య, జానీ పాల్గొన్నారు.

# విప్లవం విజయవంతం కావాలంటే.. లెనిన్ చరిత్ర చదవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-మదనాపురం

విప్లవం విజయవంతం కావాలంటే లెనిన్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ అన్నారు. మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన లెనిన్ జీవిత చరిత్ర పుస్తకం చదివి, చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడుదారి వ్యవస్థ విస్తృతమైన నేపథ్యంలో ఆర్థిక సంక్షోభాలకు దారితీసి కార్మిక వర్గం నడిరోడ్డు మీదకి వచ్చారన్నారు. దీనికి పరిష్కారం మార్క్స్ రాసిన పెట్టుబడి గ్రంథమే అన్నారు. దానిని ఆచరించి రుజువు చూపిన లెనిన్ బాటలో నడవాల్సిన పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఎర్ర పుస్తకాల కోసం వెతుకులాట ప్రారంభమైందన్నారు. పెట్టుబడిదారు వ్యవస్థ ఏ సమస్యలను పరిష్కరించలేని నిర్జీవ స్థితికి జారుతుంటే, ప్రత్యామ్నాయం కోసం వెతుకులాట అనివార్యంగా మార్క్స్ రచించిన పెట్టుబడి గ్రంథాలను చదవడం ప్రపంచ వ్యాప్తంగా మొదలైందని వెల్లడించారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో గతంలో రష్యా, తూర్పు యూరప్ దేశాలలో, నేడు చైనా, క్యూబా, ఉత్తరకొరియా, లావోస్ ఉంటే సోషలిస్టు దేశాలలో సంక్షోభ రహిత ఆర్థిక అభివృద్ధి కనబడుతుందని, అందువల్లనే పెట్టుబడుదారి పాలకుల వారి పార్టీలు ఎన్నికల చుట్టూ, సంక్షేమ పథకాల చుట్టూ పయనించేటట్లు ప్రజల్ని తిప్పుతున్నారని సూచించారు. ఈ సంక్షోభాల పరిస్థితులను ఉపయోగించుకొని ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం విప్లవాదం జయప్రదం కావాలంటే ఆనాడు రష్యాలో విప్లవం జయప్రదం చేసిన లెనిన్ విప్లవోద్యమ చరిత్రను అధ్యయనం చేయాలని వారన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు చెన్నయ్య, వెంకటేష్, చిరంజీవి, భగత్, మన్యం, వేమన్న పాల్గొన్నారు.





**వనపర్తి :** విప్లవ ప్రగతికి ధ్రువ నక్షత్రం లెనిన్ అని, ఆయన సిద్ధాంతం 100 ఏళ్లకు పైగా విజయవంతంగా కొనసాగుతోందని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట అంజనేయులు అన్నారు. బుధవారం రెడ్ బుక్స్ డే సందర్భంగా లెనిన్ ఓ విప్లవ ఆయుధం అనే పుస్తకంపై పార్టీ సభ్యులు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట అంజనేయులు పాల్గొని ప్రసంగించారు. మానవాళి విముక్తికి సాగే విప్లవ ప్రగతికి ధ్రువ నక్షత్రం లేనిన్ అని 1870లో రష్యా దేశంలో జన్మించిన లెనిన్ 1824 జనవరి 21న మరణించారు. 100 సంవత్సరాలు ఆయన మరణించి అవుతున్న ప్రపంచమంతా లెనిన్ శత వర్ధంతి సభలను విజయవంతంగా నిర్వహించుకుంటుంది. ప్రపంచంలో లెనిన్ ఆలోచనల పైన రెడ్ బుక్స్ డే సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అంతా అధ్యయనం బృందాలుగా ఏర్పడి ఆయన జీవితం ఆయన చేసిన కృషి సాధించిన రష్యా విప్లవం. అది చూపిన మార్గం గురించి చర్చించారు. 1818లో జన్మించిన కారల్ మార్క్స్ 1848లో కారల్ మార్క్స్, ఎంగిల్స్ కలిసి కమ్యూనిస్టు ప్రణాళిక విడుదల చేశారు. అనంతరం 1867లో దాస్ క్యాపిటల్ పెట్టుబడి గంధాన్ని మార్క్స్ విడుదల చేశారు. అనంతరం 1871 లో మార్క్సిజమ్ యొక్క విప్లవాయుధంతో కార్మిక వర్గ నాయకత్వంలో కార్మిక వర్గ విప్లవం మొట్ట మొదటిసారిగా ప్యారీస్ కమ్యూన్‌లో విజయవంతమైంది. 72 రోజులకే పారిస్ కమ్యూన్ విప్లవాన్ని కూలగొట్టారు. దాన్ని అనుభవాన్ని లెనిన్ అధ్యయనం చేసి మార్క్సిజమ్ కు తోడుగా లేని నిజాన్ని సిద్ధాంతాన్ని రాశారన్నారు. సిద్ధాంతం ఆచరణను మేళవించి 1917లో రష్యాలో మొట్టమొదటిసారిగా శాస్త్రీయ సోషలిజం లెనిన్ నాయకత్వంలో బోల్స్ విక్ పార్టీ ఆధ్వర్యంలో విజయవంతం అయింది. నాటి నుండి నేటి వరకు సోషలిజం యొక్క ప్రాధాన్యత తగ్గలేదు. కార్మిక వర్గం ఉన్నంతవరకు దోపిడీ రాజ్యాలు కొనసాగినంత కాలం ప్రత్యామ్నాయ విధానాల కోసం పోరాటం తప్పదని, పెట్టుబడిదారీ విధానానికి చరమగీతం పాడేది సోషలిజం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. భారతదేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న ఈ ప్రభుత్వాన్ని గద్దించడమే నేటి కర్తవ్యమని కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు తిరగబడి 2024 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించడమే లెనిన్‌కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల అంజనేయులు, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య, జి.గట్టయ్య, జి.రాబర్ట్, శ్రీనివాసులు, నందిమల్ల రాములు, బి.కురుమయ్య, ఎం.మన్యం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




**వీపనగండ్ల :** వీపనగండ్ల మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) గ్రామ పార్టీ ఆధ్వర్యంలో లెనిన్ జీవిత చరిత్ర పుస్తకాలను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ విప్లవం జయప్రదం చేయాలంటే లెనిన్ జీవిత చరిత్రలను అధ్యయనం చేయాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఎర్ర పుస్తకాల కోసం మైందన్నారు. ప్రపంచానికి ప్రత్యమయంగా మార్పు కోసం మార్ప్ రచించిన గ్రంథాలను ప్రపంచ వ్యాప్తంగా చదవడం ప్రారంభమయ్యిందన్నారు. లెనిన్ జీవిత చరిత్రను కార్యకర్తలకు చదివి వినిపించారు. లెనిన్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సిహెచ్.వెంకటయ్య, ఈశ్వర్, ఆశన్న, నాయకులు వెంకటేశ్వర గౌడ్, బత్తుల రాముడు, నాగేష్, ప్రవీణ్ గౌడ్, రామన్ గౌడ్, తిరుపతయ్య, రామకృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నుంచి ఉపయోగకరం చేసుకోవడం ఎలా

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని జడ్పీహచ్ఎస్ బాలికల పాఠశాలలో బుధవారం భారత పర్యావరణ అడవులు శీతోష్ణస్థితి మార్పులు భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కార్ప్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పాఠశాల విద్యాశాఖ సహకారంతో నిర్వహించిన వ్యర్థాల నుండి ఉత్తమమైనది ప్రదర్శనలు జిల్లాలో ఎంపిక చేయబడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల కేజీబీవీ విద్యార్థులు గైడ్లు యాజమాన్యాలు టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ డీసీపీ సెక్రటరీ చంద్రశేఖర్, ఎస్సిటి స్టేట్ ప్రాజెక్టు అధికారి రాజశేఖర్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, ఎన్జీసి జిల్లా కో-ఆర్డినేటర్ సుదర్శన్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు హాజరయ్యారు. ఆయన విద్యార్థులు రూపకల్పన చేసినటువంటి ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులు సృజనాత్మకంగా వైవిధ్యభరితంగా ప్రాజెక్టులను ఉత్తమంగా రూపకల్పన చేశారని విద్యార్థులను ఆయన కొనియాడారు విద్యార్థులు రూపకల్పనే కాకుండా నిత్యజీవితంలో పర్యావరణ స్పృహతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ నిర్వహణ పట్ల ఎన్జిసి విద్యార్థులను వారు అభినందించారు. వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి ఉత్తమ అలంకరణ సామాగ్రి మొక్కల సంరక్షణ పర్యావరణ జీవ శైథిల్య కుండలు ఇస్రోచంద్రాయన్ 3లాంచింగ్ నమూనా, నిత్య జీవితంలో ఫోర్ ఆర్స్ అనువర్తనాలు వ్యర్థ పదార్థాలతో అధిక దిగుబడిచే మిశ్రమ పంటలు వ్యర్థాలతో అర్థవంతమైన ఉపకరణాలు వేస్ట్ కార్డు బోర్డు ప్లాస్టిక్ బాటిల్ల తో అలంకరణ సామాగ్రి జనపనార గోనె సంచితో పేదవాడు ఫ్రిడ్జ్ తయారీ ఇంటి అలంకరణ సామాగ్రి తయారీ ప్లాస్టిక్ బాటిల్స్‌తో పండ్లను తెంపు యంత్రం తయారీ వ్యర్థాలతో ఆకర్షణీయమైన కళాఖండాల తయారీ వేస్ట్ పేపర్లతో వివిధ కళలతో కూడిన డిజైనర్ తయారీలను విద్యార్థులు రూపకల్పన చేయడం బాగుందన్నారు. దీంట్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు మొదటి బహుమతి తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ పెబ్బేరు కు వ్యర్థాల నుండి విద్యుత్ తయారీ గానీ మూడువేల రూపాయల బహుమతిని పొందారు రెండో బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ బాలికల వనపర్తి వారు వ్యర్థాల నుండి ఉత్తమ అలంకరణ సామాగ్రి తయారీ గాను 2000 రూపాయల బహుమతి అందుకోవడం జరిగింది మూడో బహుమతి జెడ్పిహెచ్ఎస్ జగత్ పల్లి వ్యర్థాలతో మొక్కల సంరక్షణ గాను మూడో బహుమతి వెయ్యి రూపాయలు గెలుపొందడం జరిగిందని వారు తెలిపారు





## నూతన తహసీల్దార్‌కి సన్మానం

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలం రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఎమ్మార్వో తబితా రాణి అచ్చంపేట ఆర్డీవో కార్యాలయానికి బదిలీ కాగా ఆమె స్థానంలో అమ్రాబాద్ మండల ఎమ్మార్వోగా పని చేసిన శ్రీకాంత్ బుధవారం మండల తాహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఎమ్మార్వోకి రెవెన్యూ కార్యాలయం సిబ్బంది శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సరస్వతి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సుజాత, జూనియర్ అసిస్టెంట్లు అబ్రహార్, శంకర్, ఆదిత్య, రమణమ్మ, స్వప్న, సిరియాల, ధరణి ఆపరేటర్ ఈశ్వర్, లాలు, శ్రీను, సతీష్, జహీర్ పాల్గొన్నారు.

## దాతలు ముందుకు రావాలి

- మాజీ సర్పంచ్ చత్రు నాయక్

నవతెలంగాణ-అచ్చంపేట

మైసమ్మ గుడి పూర్తి నిర్మాణం కోసం విరాళాలు ఇచ్చే దాతలు ముందుకు రావాలని మాజీ సర్పంచ్ చత్రు నాయక్ విజ్ఞప్తి చేశారు. ఎన్నో రోజులుగా మరమ్మతుకు నోచుకోని మైసమ్మ గుడికి బుధవారం మన మైసమ్మ గుడి స్లాబ్ నిర్మాణంలో గ్రామస్తులందరూ కలిసి స్లాబ్ వేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి పక్కనే ఉన్న అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లిలోని మైసమ్మ గుడి పునర్నిర్మాణంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి మాజీ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. 30ఏండ్ల క్రితం నిర్మాణమైన గుడికి పునర్నిర్మాణం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.

## వృద్ధులకు వైద్య సంచార వైద్య శిబిరం

నవతెలంగాణ-కందనూలు

నాగర్ కర్నూల్: రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామంలో వృద్ధులకు సంచార వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లాడుతు.. నాగర్ కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డా. సుధాకర్ లాల్ ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్స్ కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సంచార వైద్య శిబిరంలో 92మంది వృద్ధులకు రక్త పరీక్షలు, బి.పి. పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, మెంబర్ కృష్ణ రావు, వైద్య అధికారులు కేశవులు, అనురాధ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డైరీని ఆవిష్కరణ



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వికలాంగుల సమస్యల సాధన కోసం ఎన్‌పీఆర్‌డీ పోరాటం చేస్తుందన్నారు. ఎన్నో సమస్యలు ఈ సంఘం తమ దృష్టికి తెచ్చిందని ప్రశంసించారు. వికలాంగుల చట్టాలను తెలియజేస్తూ డైరీని ముద్రించటం పట్ల కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్, జిల్లా నాయకులు వెంకటయ్య, మహేష్, జి.ఆంజనేయులు, కుర్మయ్య ఆనంద్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

నవ తెలంగాణ-కందనూలు

నాబార్డ్ వారి సౌజన్యంతో నాగర్‌కర్నూల్ జిల్లా శ్రీపురం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ వారణాసి రంజిత్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ మేనేజర్ కౌసిల్ కుమార్ పాండే, ఎఫ్ఐసీ కౌన్సిలర్ బి.సురేష్ రెడ్డి, ఎస్‌బీఐ నరేష్ నాగర్‌కర్నూల్ బాంచ్ మేనేజర్, హరీష్, ఫీల్డ్ ఆఫీసర్స్, శివరామ కృష్ణారెడ్డి, అయ్యప్ప, బ్యాంకు మిత్ర వి.ఆంజనేయులు, కళాజాత బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లడుతూ బ్యాంకు అందించే వివిధ రకాల సేవలు, సౌకర్యాల గురించి వివరించారు. ప్రతి ఖాతాదారుడు సామాజిక భద్రత పథకాలను తీసుకోవాలన్నారు. బ్యాంకు స్కీన్స్ సకాలం చెల్లించాలని సూచించారు. మోసపూరిత ఫోన్ కాల్స్ వస్తే నమ్మకూడదన్నారు. ప్రతి ఒక్కరు పొదుపులు చేసుకోవాలన్నారు.

## ఘనంగా రెడ్ బుక్ డే



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం రెడ్ బుక్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ కార్యదర్శి పి.నరసింహ మాట్లాడుతూ లెనిన్ కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి రష్యాలో విప్లవం ద్వారా సోషలిస్టు వ్యవస్థను స్థాపించిన మహనీయుడని కొనియాడారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తకు లెనిన్ జీవితం ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కోడేరు గ్రామ కమిటీ కార్యదర్శి పి.రవి, రాజాపూం, నాయకులు బిచ్చన్న, చికిరాల కుర్మయ్య, రేకులపల్లి తండా నాను, చింతం ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్

**కందనూలు :** నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పారిశుద్ధ్య భద్రత నిర్వహణ చూసే ఎస్ఎస్‌సీ ఏజెన్సీ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి సంబంధిత కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పారిశుద్ధ్య కార్మికుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఎస్సీ ఏజెన్సీ కార్మికుల వేతనాల కోతలు పీఎఫ్, ఈఎస్ఐ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఐహెచ్ఎఫ్ఎంఎస్ టెండర్స్ ప్రక్రియ పూర్తి చేసి జీవో నెంబర్ 60 ప్రకారం పెరిగిన కొత్త వేతనాలు తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం రూ.10,200 వేతనం చెల్లించాల్సి ఉన్న సంబంధిత ఎస్ఎస్సి ఏజెన్సీ నిర్వాహకులు 2017 నుండి ఇప్పటివరకు కేవలం రూ.7,600 వేతనం చెల్లిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల్లో కూడా పారదర్శకత లేదని ఎంత పిఎఫ్ చెల్లిస్తున్నారో తెలియని దుస్థితి నెలకొందన్నారు. ఈ ఏజెన్సీ ఆగడాలపై ఇప్పటికి అనేక పర్యాయాలు ఫిర్యాదులు చేసిన చర్యలు లేవన్నారు. తక్షణమే విచారణ జరిపి ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టి రద్దు చేసి సంబంధిత కాంట్రాక్టర్ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టి కార్మికులకు 2017 నుండి ఏరియర్స్‌తో కలిపి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఐహెచ్ఎఫ్ఎంఎస్ టెండర్లను తక్షణమే పూర్తి చేసి జీవో నెంబర్ 60 ప్రకారం కొత్త వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీనివాస్, బాలపీరు, ఆస్పత్రి పారిశుధ్య సిబ్బంది మణెమ్మ, గౌరమ్మ, మహేశ్వరి, అలివేల, బురాన్ మీ, రేణుక, అలివేల పాల్గొన్నారు.

## ఎన్‌పీఆర్‌డీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల భవనంలో బుధవారం ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్, జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతమ్ మాట్లాడుతూ 2010న సంఘం ఆవిర్భవించిందన్నారు. పటిష్టమైన నిర్మాణంతో, ఖచ్చితమైన క్రమశిక్షణతో సంఘం పనిచే స్తుందన్నారు. ఎన్‌పీఆర్‌డీ పోరాటాల ఫలితంగానే 2016 వికలాంగుల రక్షణ చట్టం రూపొందిందన్నారు. వికలాంగులకు రూ.3016 పెన్షన్ రావటంలో కీలకపాత్ర పోషించా మని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నప్పుడు పెద్ద ఎత్తున కదిలించి పోరాటాలు చేశామన్నారు. రాష్ట్రంలో పటిష్టమైన నిర్మాణం కలిగిన ఏకైక సంఘం ఎన్‌పీఆర్‌డీ మాత్రమేనన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పొదిల రామయ్య, వర్ధం పర్వతాలు, ఆర్.శ్రీనివాసులు, ఎన్‌పీఆర్‌డీ జిల్లా నాయకులు వెంకటయ్య, మహేష్, జి.ఆంజనేయులు, కుర్మయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే

- జిల్లా జనరల్ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ
- సానిటరీ సూపర్వైజర్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశం

నవతెలంగాణ-కందనూలు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బాధ్యత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులపై ఉందని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఎమ్మెల్యే కూచుకున్న రాజేష్ రెడ్డి



బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న పరిసరాలను ఎమ్మెల్యే పరిశీలించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాల చెత్త చెదారంతో మెడికల్ వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉన్నాయని ఎమ్మెల్యే గమనించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకుండా నిర్లక్ష్యం ఏంటని ఆస్పత్రి అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఆస్పత్రి పరిశుభ్రతను చూసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉంటున్న సానిటరీ సూపర్వైజర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి కేవలం నిరుపేద కుటుంబాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందన్నారు. వివిధ రోగాలతో ఆస్పత్రికి వస్తే ఇక్కడ కొంత రోగాలు వచ్చేలా పరిసరాలు ఉండడం తగదన్నారు. ఆస్పత్రి పరిసరాలు నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రోగులను ఇక్కడి సిబ్బంది ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. కాన్పులు ఇతర వైద్య సేవలకు ఆస్పత్రికి కింద స్థాయి సిబ్బంది రోగులనుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లో రోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన



వరిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అచ్చంపేటపై సీఎం ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో రెండు ముఖ్యమైన రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివేదిక సమర్పించారని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. మంత్రి నితిన్ గడ్కారీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అచ్చంపేట మీదుగా మరో రెండు జాతీయ రహదారులు 1.బెంగళూర్-హైదరాబాద్ జాతీయ రహదారి మధ్యలో ఉన్న భూత్పూర్ రహదారిని వయా నాగర్‌కర్నూల్-అచ్చంపేట-మన్ననూర్-మద్దిమడుగు-గంగాలకుంట ఆంధ్రప్రదేశ్ శ్రీగిరిపాడు



వరకు జాతీయ రహదారిగా పొడిగించాలని నివేదికలో పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కృష్ణనదిపై వంతెన నిర్మాణం చేపట్టి, మద్దిమడుగు-మాచర్ల రహదారి ఏర్పాటుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2.నల్లగొండ-దేవరకొండ-డిండి-అచ్చంపేట-బల్మూర్-లింగాల-కొల్లాపూర్-పెంట్లవెల్లి-కొల్లాపూర్-అలంపూర్-పుల్లూర్(కర్నూల్) రహదారిని జాతీయ రహదారిగా అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి నివేదికలో పొందుపరిచారు. నల్లమల్ల ప్రాంతం వెనుకబడిన అచ్చంపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రత్యేంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన రవాణా శాఖ అధికారిని సన్మానం

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా నూతన రవాణా శాఖ అధికారిగా రెండు రోజుల క్రితం వచ్చిన సిహెచ్.బాలుని మర్యాదపూర్వక కలిసి శాలువాతో సత్కరించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25లక్షల మంది రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న రవాణా రంగ కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా తమ మేనిఫెస్టోలో చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు దాన్ని ఊసే ఎత్తలేదన్నారు. మరొకవైపు కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ 106(1)(2) న్యాయ సహితలో భాగంగా తీవ్రమైన చట్టాలను తీసుకొచ్చి రవాణా రంగాన్ని విచ్ఛిన్నం చేసి భయభ్రాంతులకు గురి చేయడానికి పూనుకున్నదన్నారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2019లో తెచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న



సహరీ యాప్ తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలన్నారు. ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు నెలకు రూ.12వేలు జీవన భృతి చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నూతన రవాణా శాఖ అధికారికి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, శేషు, నాగరాజు, వెంకటేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

# కాలం చెల్లిన మందులు..




నవతెలంగాణ-కందనూలు

వెన్నుముక నొప్పితో బాధితుడు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లిన రోగికి చేదు అనుభవం ఎదురయింది గత ఏడాది అక్టోబర్ నెలలోనే కాలం చెల్లిన మందులు అమ్మారు అవి వాడిన రోగి తీవ్ర వాంతులతో బాధపడుతూ అస్వస్థతకు గురయ్యాడు ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ ముందు ఉన్న ఒక ప్రైవేటు ఆర్తో ఆస్పత్రిలో బుధవారం చోటుచేసుకుంది జిల్లా కేంద్రానికి చెందిన ఎండి మగ్దూం వెన్నుముక నొప్పి ఉందని ఎముకల వైద్యుడు వద్దకు వచ్చాడు వైద్యుడు రాసిన నొప్పికి సంబంధించిన మందుల చీటీ ఆధారంగా పక్కనే ఉన్న మెడికల్ స్టోర్లో తీసుకున్న మందులు వాడిన కొద్దిసేపటికి తీవ్ర వాంతులతో అనారోగ్యానికి గురయ్యాడు వెంటనే సదరు వైద్యుడి వద్దకు వెళ్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో పాటు వైద్యం చెయ్యను అంటూ పారిపోయాడు దీనిపై బంధువులు స్థానికులు ఆందోళన చేపట్టారు. ఇట్టి అంశంపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

## ఎంఈడీ విద్యార్థికి బంగారు పతకం



నవతెలంగాణఅచ్చంపేట

పాలమూరు విశ్వవిద్యాలయం 2023 విద్యా సవత్సరానికి సంబంధించిన వివిధ కోర్సులకు విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పథకాలు ప్రకటించింది. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రగతి ఎంఈడీ కళాశాల విద్యార్థి శ్వేతకు బంగారు పంతకానికి ఎంపికయ్యింది. మార్చిలో నిర్వహించే కాన్వేకేసన్‌లో పతకం అందుకోనున్నారు. దీంతో బుధవారం కళాశాల యాజమాన్యం నాగయ్య, జగపతిరావు, అధ్యాపక బృందం విద్యార్థినిని అభినందించి, సన్మానించారు.

## 27న వాహనాలకు వేలం పాట : ఎక్సైజ్ సీఐ

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 27న ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో పట్టుబడ్డ 19 వాహనాలకు నాగర్‌కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రమణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు రూ.5వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలన్నారు. ఒకవేళ వేలంపాటలో వాహనం రాకపోతే అదే రోజు మధ్యాహ్నం డిపాజిట్ డబ్బులు వేలంపాటదారులకు చెల్లించనున్నట్లు వారు తెలిపారు.

## విద్య ఉపాధి అవకాశాలకు హబ్‌గా కొల్లాపూర్

- కోసా ప్రధాన కార్యదర్శి శశికాంత్ వాల్మీకి

**కొల్లాపూర్ :** విద్య ఉపాధి అవకాశాలకు హబ్బుగా కొల్లాపూర్ ఉండేవిధంగా కొల్లాపూర్ ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్(కోసా) పనిచేస్తుందని కోసా ప్రధాన కార్యదర్శి శశికాంత్ వాల్మీకి అన్నారు. బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యపై అవగాహన కల్పించారు. కోసా ఆధ్వర్యంలో కోసా గౌరవ అధ్యక్షులు ఎక్సైజ్ అబ్కారి శాఖ టూరిజం సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు, కోసా ముఖ్య సలహాదారులు ఐఐటి ఢిల్లీ మాజీ డైరెక్టర్ బిట్స్ పిలాని వైస్ ఛాన్సలర్ రామ్‌గోపాల్ రావు, సలహాదారులు మియాపూర్ రమేష్, మదన్ మోహన్ రావు, కోసాలోని సభ్యుల దృఢ సంకల్పంతో కొల్లాపూర్ ప్రాంతంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఏప్రిల్ 3న కొల్లాపూర్‌లో మెరిట్ పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు హైదరాబాదులోని కోఠీలో ఉన్న ప్రముఖ కోచింగ్ సెంటర్ శ్రీ సాయి మేధ సహకారంతో ఉచితంగా పాలీసెట్ కోచింగ్‌తో పాటు ఉచితంగా మెటీరియల్, హాస్టల్ వసతి కల్పించబడుతుందన్నారు. సాంకేతిక విద్య ద్వారా జీవితంలో స్థిరపడేందుకు అనేక అవకాశాలు ఉంటాయన్నారు. ఈ ప్రాంతంలో ప్రతిభ కలిగిన పేద మధ్యతరగతి విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేందుకు కోసా ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తుందన్నారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలోని 20 మండల కేంద్రాలలో బుధవారం మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలకపల్లిలో మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పేపర్‌ను విడుదల చేసి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్ర సాంకేతికతను, ప్రయోగ నైపుణ్యాలను, ఆలోచన శక్తిని పెంపొందించడానికి ఇటువంటి టాలెంట్ టెస్ట్‌లు ఉపయోగపడతాయన్నారు. మండలస్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచి






న విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 23న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారు. జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారన్నారు. మండలస్థాయిలో గెలిచిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు ప్రత్యేకంగా అభినదించారు.

**అచ్చంపేట :** విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి అలమరుచుకోవాలని మండల విద్యాధికారి రామారావు సూచించారు. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ ఆదేశానుసారంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి రామారావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి



మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్, సైన్స్ ఉపాధ్యాయులు స్వామీలాల్, శంకర్, సరస్వతి, షాహిని బేగం పాల్గొన్నారు.

**పెంట్లవెల్లి :** మండల కేంద్రంలో పాఠశాలలలో సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవాలని మండల్ నోడల్ ఆఫీసర్ బలరామ కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో నేషనల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని మండల్ నోడల్ ఆఫీసర్ ఈ.బలరామకృష్ణారావు, మండల ఇన్చార్జెస్ సీవీ.రావు అల్వాల్ అర్జున్‌గౌడ్, ఉపాధ్యాయులు విడుదల చేస్తూ సైన్స్ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పరీక్షలు నిర్వహించబడతాయన్నారు.

## మానసిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోటపల్లి సుబ్రహ్మణ్యం మెమోరియల్ హైస్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు మానసిక సమస్యలపై అవగాహన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ మాధురి మాట్లాడుతూ స్ట్రెస్ అనగానేమి దాన్ని రాకుండా ఏం చేయాలి. స్ట్రెస్ లక్షణాలు గురించి విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంట్రోల్ చేయలేని వాటిని గురించి అతిగా అనగా ఎక్కువగా ఆలోచించడమే స్ట్రెస్ అని ఆమె తెలిపారు. స్ట్రెస్ అనేది చాలా రకాలుగా ఉంటుందని అది ఫిజికల్ స్ట్రెస్, మెంటల్ స్ట్రెస్, సైకాలజికల్ స్ట్రెస్, ఫైనాన్షియల్ స్ట్రెస్ ఉంటాయన్నారు. స్ట్రెస్ వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. అనేది మనం కల్పించుకున్నది దాన్ని రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు నేను ఎలాంటి ఒత్తిడినైనా సరే హ్యాండిల్ చేయగలను అనే నమ్మకం ఉంటే స్ట్రెస్ మనలను దరిచేరదన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ముఖ్యంగా ఐదు అలవాట్లను తగ్గించుకోవాలని




అవి అతిగా తినటం, అతిగా వినటం, అతిగా మాట్లాడడం, అతిగా చూడటం పాటిస్తే జీవితంలో ఒత్తిడి దరిచేరదన్నారు. మెడికల్ సైన్స్ ప్రకారం శారీరకంగ బలహీనంగా ఉండడం వల్లనే మానసిక జబ్బులు వస్తాయన్నారు. ఈ రోజుల్లో మల్టీ టాస్కుల వల్ల సులభంగా హాయిగా సరళంగా తేలికగా గడపలేక పోతున్నారని తెలిపారు. ఒత్తిడి వలన మానసిక ఆందోళన అనుమానం బోర్ కొట్టడం నిద్రలేమి బరువు తగ్గడం, పెరగడాని ఒత్తిడి ఆర్థిక భారం మానసిక సంబంధాలు తెగిపోవడం వలన సమాజము ఒత్తిడికి లోనవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కే.గోవర్ధన్, ఏఎన్ఎం గజవర్ధనమ్మ, ఆశా వర్కర్లు షమీం, జయమ్మ, వరలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వేరుశనగ నాణ్యత ప్రమాణాలపై అవగాహన

**కందనూలు :** గత వారంరోజులుగా వేరుశనగ రైతులు ధరల విషయంలో ఆందోళన చెందుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉన్నత అధికారులు వేరుశనగ సరుకు క్రయ విక్ర యాలు, ధరల గురించి రైతులకు అవగాహన కల్పించటానికి, వేరుశనగ నాణ్యత ప్రమాణాలు తెలుసుకొనుటకు వ్యవసాయ మార్కెట్ కమిటి, నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డ్‌ను బుధవారం సందర్శించారు. ప్రస్తుతం ఈ సీజన్లో ధర దాదాపుగా రూ.7వేల వరకు వస్తాయి. ఒకవేళ తక్కువ ధర వచ్చిన సరుకును మార్కెటింగ్ సిబ్బంది వెంబడే సరుకును పరిశీలించి అదేవిధంగా సంబధిత ఖరీదుదారునితో చర్చించి రైతుకు మేలు చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా రైతులు, కామిషన్ ఏజెట్లకు, ఖరీదుదారులతో సమావేశం ఏర్పాటు చేసి వేరుశనగపై చర్చించారు. దీనికి అనుగుణంగా తగు సూచనలు, జాగ్రతలు తెలిపారు. రైతులు తమ సరకును మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే సమయంలో మట్టితాలు ఎక్కువగా ఉండడం, పచ్చి సరుకు తీసుకురావడం చేత ధర తక్కువగా వస్తుంది. కావున రైతులు మట్టి, తాలు ఎక్కువగా ఉండకుండా మార్కెట్ యార్డ్‌కు తీసుకురావాలన్నారు. రైతులు తమ సరుకును తగిన తేమ, నాణ్యతకు లోబడి మార్కెట్ యార్డుకు తీసుకు



రావాలని సూచించారు. మార్కెటింగ్ సిబ్బంది కమీషన్ దారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి కమీషన్ దారులు తమకు సంబంధించిన రైతులకు తేమ, నాణ్యత ప్రమాణాల విషయంలో అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో సింగారెడ్డి ఉపసంచాలకులు, వ్యవసాయ శాఖా ఆఫీస్ అఫ్ కమీషనర్ అండ్ అగ్రికల్చరల్, హైదరాబాద్, పద్మ హర్ష ఉపసంచాలకులు, మార్కెటింగ్ శాఖా, హైదరాబాద్ రమేష్ బాబు, డివిజినల్ వ్యవసాయ శాఖ అధికారి జి.బాలామణి, మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటి సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
గురువారం ఫిబ్రవరి 22, 2024 www.navatelangana.com

## ఈవీఎంల తరలింపు



**జోగులాంబ గద్వాల :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. మొదటి స్థాయి తనిఖీలో లోపాలున్న ఈవీఎం యంత్రాలను ఈ.సీ.ఐ.ఎల్ హైదరాబాద్‌కు తరలించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్ని కల అధికారి బీ.ఎం సంతోష్ తెలిపారు. బుధ వారం జిల్లా పీజేపీ సముదాయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాంను రాజకీయ పార్టీ ప్రతి నిధుల సమక్షంలో ఓపెన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి స్థాయి తనిఖీలో భాగంగా లోపాలున్న 34 బ్యాలట్ యూనిట్లు, 2 కంట్రోల్ యూనిట్లు, 5 వీవీ ప్యాట్లు, తెలంగాణ శాసనసభ ఎన్నికలు -2023 లో నాన్ ఫంక్షనల్ (బి-కేటగిరి ) 18 వీ.వీ. ప్యాట్స్ యంత్రాలను ఈ.సీ.ఐ.ఎల్ హైదరాబాద్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సీ. సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్ , తహసీల్దార్ వెంకటేశ్వర్లు , ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌గా ... ఎం. వెంకటేశ్వర్లు



**జోగులాంబ గద్వాల :** జోగులాంబ గద్వాల్ జిల్లా నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్‌గాముసిని వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అదనపు కలెక్టర్ల బదిలీల్లో ముసిని వెంకటేశ్వర్లు బదిలీ పై జోగు లాంబ గద్వాల్ జిల్లాకు అదనపు కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు.



## బీజేపీని ఓడించండి..

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజు

**అలంపూర్ :** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఒంటరి చేసి ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజు అన్నారు. బుధవారం కేవీపీఎస్ కార్యాలయంలో లెనిన్ శత వర్ధంతి సందర్భంగా రెడ్ బుక్ డే నిర్వహించారు. లెనిన్ ఓ విప్లవ ఆయుధం అనే పుస్తకాన్ని సామూహిక పఠనం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ లెనిన్ 1924 జనవరి 21న మరణించారని, లెనిన్ చనిపోయి 100 ఏండ్లయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లెనిన్ జీవిత చరిత్రకు సంబంధించిన సామూహిక పుస్తక పఠనం జరుగుతుందని, అందులో భాగంగా బుధవారం అలంపూర్‌లో నిర్వహించినట్లు తెలిపారు. 1870 ఏప్రిల్ 22న లెనిన్ జన్మించారని,17 ఏళ్ల వయసులోనే లెనిన్ విప్లవ కార్యాచరణ ప్రారం భమైందని, జార్ చక్రవర్తి పాలనకు వ్యతిరేకంగా కార్మికులను రైతులను ప్రజలను సమీకరించి పోరాటం చేశారని అన్నారు. జార్ చక్రవర్తి పాలన నుంచి 1917 లో విప్లవం విజయవంతమై ప్రజలకు విముక్తి కలిగిందని అన్నారు. తొలి కార్మిక వర్గ రాజ్యానికి అధినేతగా లెనిన్‌ను ఎన్నుకున్నారని, కార్మికుల, కర్షకుల సోవియట్ ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. సోషలిస్టు ప్రభుత్వం నిలదొక్కుకునేలా చేయడానికి లెనిన్ నిరంతరం కృషి చేశారని అన్నారు.లెనిన్ అందించిన పోరాట స్ఫూర్తితో కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, ప్రజల మధ్య మత వైశ్యామ్యాలు పెంచి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ లబ్ధి పొందాలని చూస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, దేశాన్ని సర్వనాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటాన్ని పోలీసుల ద్వారా అణిచివేయాలనే ప్రయత్నం చేస్తుందని అన్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా, రుణమాఫీ చేయకుండా రైతుల ఓట్లను కొల్లగొట్టడానికి వ్యవసాయ శాస్త్రవేత్త అయిన ఎమ్మెస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇచ్చారని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు నాగరాజు, ఆశన్న, మాలిక్ భాష, రఫీ, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో'ను విజయవంతం చేయండి

- ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజు



**గట్టు :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గట్టులో అంగన్వాడీ టీచర్లకు పల్స్ పోలియో కార్యక్రమంపై ఎన్ డీ డీ ప్రోగ్రాం లో బుధవారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో డాక్టర్ రాజు మాట్లాడుతూ 0-5 వయస్సులోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఇదివరకు అందరం కలిసి చేసి విజయవంతం చేశామని ఈ సంవత్సరం కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ , సీహెచ్ ఓ హుస్సేన్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్బూద్, సూపర్‌వైజర్‌స్వర్ణలత,అంగన్వాడీ టీచర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నారాయణపేటటౌన్ :** నారాయణపేట మండలంలోని అభంగపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా శ్రీవల్లి, కలెక్టర్ ఎం.శ్రావణి, డిప్యూటీ కలెక్టర్ విష్ణు, డీఈఓ రాధిక, ఎంఈఓ సాయి రాం తమతమ విధులు నిర్వహించారు. విద్యార్థులను సిబ్బంది అభినందించారు.ప్రధానోపాధ్యాయులు అంబర్‌నాథ్, ఉపాధ్యాయులు సాయి కిరణ్ , మాధవి, మౌనిక, చైతన్య, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ :** మరికల్ మండలం ఎలిగండ్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.విద్యార్థులకు చక్కగా బోధించిన ఉపాధ్యాయులకు బహు మతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు కిషోర్, కళ్యాణి, సత్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ, శుభకార్యాల్లో.. ఎమ్మెల్యే

**ధరూర్ :** మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం జరిగిన పలు వివాహ, శుభకా ర్యాలలో గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. అనంతరం గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, వెంకటేష్ రామ కృష్ణ రెడ్డి, కె.టి దొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, బీఆర్ఎస్ నాయకులు హను మంతు నాయుడు, హరి ప్రసాద్ గౌడ్ , బజారి , రాము, నాగన్న భాస్కర్, మధు, యూత్ మండల అధ్యక్షుడు సంతోష్, ఆయ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్‌సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి ఆంధ్రలో కంటే ..
# బీఆర్ఎస్ పాలనలోనే అధిక దోపిడీ

- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు
- పాలమూరు - రంగారెడ్డిని మోడీ ఎందుకు జాతీయ ప్రాజెక్టు చేయలేదు,
- కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం
- నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంతో లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరు





**కోస్గి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో కంటే బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.27 వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేని ఘనత కేసీఆర్‌దేనని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించని మోడీని ఓడించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ కోయిల్ సాగర్, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి పథకాలను పూర్తి చేయకుండా పాలమూరును, కొడంగల్ నియోజకవర్గాన్ని ఎడారిగా మార్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. పది సంవత్సరాలు గడిచిన కృష్ణ వికారాబాద్ రైల్వే లను చేపట్టలేదన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి, 4 ఎంపీలు, ఉండి తెలంగాణకు పది రూపాయలు తీసుకువచ్చారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్ లో నన్ను 50వేల మెజార్టీతో గెలిపిస్తే దాదాపు రూ. 5 వేల కోట్లు మంజూరు చేశానని, రాబోయే ఎంపీ ఎలక్షన్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి 50 వేల మెజారిటీని తీసుకువస్తే మరో ఐదు వేల కోట్ల రూపాయలతో కొడంగల్ ను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఏఐసీసీ సెక్రెటరీ చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ ప్రజలు చదువు కోసం అష్ట కష్టాలు పడి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారని, ఇప్పుడు మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్ కళాశాల, నర్సింగ్, మహిళా డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసి కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని అన్నారు. వైఎస్సార్ ఆధ్వర్యంలో జలయజ్ఞం ప్రారంభమైతే, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరో జలయజ్ఞం ప్రారంభమై నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభమై లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత సీఎందేనని అన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రూ.8 లక్షల కోట్ల అప్పులతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ అని అవినీతి రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పాలమూరు ప్రాజెక్టు, నెట్టెంపాడు, కల్వకుర్తి, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం, కోయిల్ సాగర్ బీమా నిధులు కేటాయించి వలసల జిల్లాను సస్యశ్యామలంగా చేస్తామని అన్నారు. రోడ్లు,భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పాలకులు నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ పారుతుంటే పట్టించుకోలేదని మూసీ నది ప్రక్షాళనతో అందించి ఫ్లోరైడ్ తరిమికొడతామని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి ప్రపంచంలోనే అద్భుతం సృష్టిస్తామని కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి మూడు నెలల్లోనే కుంగి పోయిందనీ, పదవి పోయాక కేసీఆర్ సైతం మూలనపడ్డారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబం రేవంత్ కాలిగోటికి సరిపోరని మండిపడ్డారు. త్రిబుల్ ఆర్ రోడ్ల వల్ల హైదరాబాదు మరింత అభివృద్ధి చెందుతుందని మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేస్తామని అన్నారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి అంబర్పేట నియోజకవర్గానికి 100 రూపాయలు కూడా తెచ్చుకోలేదని ఎద్దేవ చేశారు. భువనగిరి కొండ పైకి రూప్ వే కోసం రూ.50 కోట్లు మంజూరు చేస్తానని, నేటి వరకు చేయలేదని ఎద్దేవాచేశారు. నీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యానని ఒకసారి ఎంపీగా ఉన్నానని నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.5000 కోట్ల రూపాయలు కేటాయించడం నేను ఇంతవరకు ఎన్నడు చూడలేదని కొడంగల్ ప్రజలు చేసుకున్న పుణ్యమని అన్నారు. దేశంలోనీ కాంగ్రెస్ పార్టీలలో తెలంగాణ ఆదర్శంగా మిగిలిపోతుందని అన్నారు.10 సంవత్సరాల కాలంలో కొడంగల్ వెనుకబడిందని , నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష 30 వేల ఎకరాలకు సాగు నేరు తాగునీరు అందం ఉందన్నారు. రాజీవ్ బీమా ప్రాజెక్టు ద్వారా ఏడు టీఎంసీల నీటిని ఏడు స్టేజిలలో 230 మీటర్ల ఎత్తులో నీటిని ఎత్తిపోసి పది చెరువులను రిజర్వాయర్లుగా మారుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక, మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, ఏఐసీసీ సభ్యులు మల్లు రవి, మర్రి చెన్నారెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్,బీఆర్ఎస్‌లు దొందుదొందే ..

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి



**నారాయణపేటటౌన్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను ఏ విధంగా అమలు చేస్తారనేది స్పష్టత ఇదివరకు ఇవ్వడంలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి అన్నారు.బుధవారం నారాయణపేట పట్టణం శివారులోని శాసన్ పల్లి రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విజయ సం కల్ప యాత్రలో భాగంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ దొందు దొందే అని అన్నారు.రాబోవు పార్లమెంట్ ఎన్నిక లలో తెలంగాణలో 17 సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 370 స్థానాలలో గెలు పొంది నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాన మంత్రిగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థి ఎవరనేది స్పష్టత లేదని అన్నారు. బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితిలో లేదని , ఆ పార్టీ ఉనికి కోల్పోయిందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలవుతాయని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఉష్‌కాకి అన్నట్లు ఉన్నావని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి , శాంతకుమార్ , నాగురావు నామాజీ, రతంగపాండురెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

# అపజయాలను మెట్లుగా మలచుకోవాలి : ఎస్పీ



**జోగులాంబ గద్వాల :** విద్యార్థులు తమ లక్ష్య సాధనలో ఎదురయ్యే అపజయాలను స్పిరిట్‌గా తీసుకుంటూ ముందుకెళ్తేనే తమ లక్ష్యాలను చేరుకుంటారని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. గ ద్వాల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీ య సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమా వేశానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశి ంచి మాట్లాడుతూ ప్రతివిద్యార్థి తమ జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరే క్ర మంలో వచ్చేఅడ్డంకులను, అపజయాలను మె ట్లుగా మార్చు కొని అధిగమిస్తేనే తమ లక్ష్యాన్ని చేరుకుంటారని, ఆ దిశగా విద్యార్థుల అడుగులు వేయాలని అన్నారు . తమకు వచ్చే ప్రతి అడ్డంకిని తమకు అనుకూలంగా మలుచుకోవాలని, అపజ యాలను స్పిరిట్ గా తీసుకోవటం అలవర్చుకోవాలని అప్పుడే డ్రీమ్స్‌ను చేరుకుంటారని అన్నారు. విద్యార్థులు ప్రతి రోజు తమ లక్ష్యాన్ని గుర్తు చేసుకోవాలని , అలాగే ప్రతి రోజు తమ అలవాట్లను గుర్తు చేసుకొని వాటిలో తమ లక్ష్యాన్ని చేరేందుకుఅడ్డంకిగా ఉన్నా అలవా ట్లను వదులుకోవాలని , ఉపయోగపడే అలవాట్లను మెరుగు పరుచుకో వాలన్నారు. అందులో భాగంగా సోషల్ మీడియాకు కొంత సమయం ఇవ్వాలని, రోజు మొత్తం దానిలోనే ఉంటుసమయాన్ని వృథా చేసుకోవద్దని పేర్కొన్నారు. కష్టపడకుండా గోల్స్ ను ఆశించవద్దని, ఎక్కువ సమయం మంచి బుక్స్‌ను చదివేందుకు ఉపయోగించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గోల్‌కు, తల్లిదండ్రులకు, తనకు ప్రియారిటీని ఇచ్చుకున్నాకే స్నేహితులకు ఇవ్వాలన్నారు. విద్యార్థినులు తమ లక్ష్యాలను తల్లి దండ్రుల ముందుంచాలని, ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా ఎదిగేందుకు విద్య ఒక్కటే మార్గం అని, చిన్నచిన్న సమస్యలకు బయపడొద్దన్నారు . జీవితంలో స్థిరపడ్డాకే వివాహం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి హృదయ రాజు, ప్రిన్సిపాల్ వీరన్న , అధ్యాపకులు బాలకృష్ణ, శిరీష, బోరవెల్లి పవన్ కుమార్, శేఖర్, ,కలీముల్లా, గీతా, అనూష సుతారి గోపి ఎస్. నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



**ఊట్కూర్ / మరికల్ :** కోస్గి పట్టణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్న సందర్భంగా మక్తల్, ఊట్కూర్ మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనంలో కోస్గి పట్టణంలో జరిగే బహిరంగ సభకు బయలుదేరారు. కార్యక్రమంలో ఊట్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి , ఎల్కోటి నారాయణరెడ్డి , కొక్కు లింగం , చందాపూర్ రవికు మార్, మల్లెపల్లి అశోక్, జలాల్ , మోహన్ రెడ్డి, అర్పత్ , మక్తల్ మండలం నుంచినాయకులు, కార్యకర్తలు , అభిమానులు తరలి వెళ్లారు. అలాగే మరికల్ మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెలగుంది వీరన్న, ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ, మహిళా సీనియర్ నాయకురాలు వినతమ్మ, యూత్ అధ్యక్షులు అంజిరెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు జంగిడి ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి జంగిడి రవి, ఓబీసీ మండల ఉపాధ్యక్షులు గొల్ల రాజు, మండల యూత్ సోషల్ మీడియా అధ్య క్షులు ఏ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు బైసన్ రఘు, బొంత మొగులయ్య, భీమ్ రెడ్డి, గడ్డం శ్రీను, జనర్ధన్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జై శివన్న, జై పర్ణికారెడ్డి అంటూ నినాదాలు చేస్తూ కోస్గికి బయలుదేరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



**గట్టు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓబ్లేస్ ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా అన్వర్ భాష, జాయింట్ కలెక్టర్‌గా- ఇశాంత్ ఎంఈఓ . చరణ్ హెచ్‌ఎంగా రోహిత్ సాగర్, ఉపాధ్యాయులుగా స్పందన, అశ్విని, అంజలి, సంధ్య కార్తీక్ఇందు,మానస, నవిత, రవణీత, యువరాజ్ తిమ్మప్ప దాదాపు 30 మంది విద్యార్థి ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, ఉపాధ్యాయులు శివశంకర్, శివ ప్రసాద్, రాజు సాగర్, పరుశరామ్, జిన్ను నర్సింహులు గౌడ్, నర్సింహులు, హాజీ పాషా, ఆశబీ, గణేష్, రాఘవేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకి సన్మానం



**ధరూర్ :** ధరూర్ పోలీస్ స్టేషన్‌కి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ విజయ్ కుమార్‌ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు ,నాయకుల బృందం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు ప్రతి ఒక్కరికీ సమన్యాయం అందించి సమస్యల పరిష్కారం దిశగా సేవలు అందించి మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పరుశ రాముడు, జమ్మన్న, సీనియర్ నాయకులు అడవి ఆంజనేయులు, మల్దకల్, జగదీష్, మండల ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, కార్యదర్శి రాము, వామన్‌పల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు వీరేష్, మద్దిలేటి, గోవిందు, దరెప్ప, స్వామి, రామకృష్ణ, కే.రామకృష్ణ, విజేంద్ర, ఆంజనేయులు, ఇస్మాయిల్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

**ఊట్కూర్ :** పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పరీక్షలు ఒత్తిడీని ఏ విధంగా అధిగమించాచాలని ప్రభుత్వ డాక్టర్ భవానీ అవగాహన కల్పించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పరీక్షలలో ఒత్తిడీని ఏ విధంగా జయించాలని, స్ట్రెస్ మేనేజ్మెంట్ సూచనలు, సలహాలు, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలోఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ , ఆరోగ్య కార్యకర్త శైలజ , ఆశా కార్యకర్తలు రేణుక , పద్మ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

**అంగన్వాడీ సెంటర్లలో..**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు.. మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ లో పిల్లలు రక్తహీనత పోషకాహార లోపం, లక్షణాలు, నివారణపై చిన్నారుల తల్లులకు ఆరోగ్యం, విద్య పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భవానీ , ఆరోగ్య విస్తరణ అధికారి విజయ కుమార్, ఆరోగ్య కార్యకర్త, ఆశాకార్యకర్తలు , అంగన్వాడీ టీచర్స్, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

